## మున్సిపాలిటీ నిర్ణయించిన రుసుం వినియోగదారులు చెల్లించాలి

**మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి**

మహబూబాబాద్, నవంబర్ 4: మున్సిపాలిటీ అధికారులు నిర్ణయించిన రుసుంలను వినియోగదారులు చెలించాలని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ కటంగూరి ప్రసన్నారాణి అన్నారు. శనివారం వివిధ షాపుల వారికి కేటాయించిన రుసుములను కమిషనర్ వెల్లడించారు. హోటల్ నిర్వహించే వారికి రూ.వెయ్యి, దాబా, స్వీట్ షాపులు, టీ, కాఫీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వారికి రూ.500, సినిమా హాళ్లకు రూ.1500, మ్యారెజ్, ఫంక్షన్, బాంక్వెట్ హాళ్లకు రూ.3వేలు, బల్క్ వేస్ట్ జనరేటర్స్(ఒకరోజు 100 కిలోల కంటే ఎక్కువ ఉత్పత్తి చేసే వారు) రూ.3వేలు, వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు రూ.వెయ్యి ప్రతి నెలా మున్సిపాలిటీకి చెల్లించాలన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న సొసైటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

## పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ రమేశ్ అన్నారు. శనివారం పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి ఈ బుక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉప్పలయ్య, తిరుపతి, సతీశ్‌కుమార్, వనజ పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి తాళ్లూరి విజయ, భర్త: లక్ష్మీనారాయణ, నివాసం: గ్రామము: కురవి, మండలం కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 10273/2023, తేది: 11-08-2023, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్థి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటి నెం. 1-23/5/E (Part), (Assessment No. 94) విస్తీర్ణము: 105.94 చ.గ.లు, సమము: 88.57 చ.మీ.లు, దానికి హద్దులు: తూర్పు: బాలగాని వెంకన్న గారి గృహము, పడమర: తాళ్లూరి సంతోష్ (పార్ట్) జి.పి. ఇంటి నెం. 1-23/5/E, ఉత్తరం: గ్రామ పంచాయితి రోడ్డు, దక్షిణం: గ్రామ పంచాయితి రోడ్డు.

తేది: 04-11-2023,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.


# బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం

- నిరుపేదలను ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కుమార్తె తేజస్విని
- కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన

మహబూబాబాద్, రూరల్, నవంబర్ 4 : స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కుమార్తె తేజ్వని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని సింగారం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనేక పథకాలు అందిస్తూ రాష్ట్రంలోని నిరుపేదలను ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత పాలకులు తమ సొంత ప్రయోజనాల కోసం ఆలోచించి అభివృద్ధిని మరిచారన్నారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతికి కృషి చేశారని, మళ్లీ బీఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి చేసే పార్టీని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తేళ్ల శ్రీను, నాయిని రంజిత్, ఎంపీటీసీ తోట ఏకాంబ్రం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

ఇనుగుర్తి: తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని మండల యూత్ సమన్వయ కర్త తమ్మడపల్లి పవన్ అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలను రాష్ట్రంలో కేసీఆర్ అందిస్తున్నారని తెలిపాడు. శనివారం మండల కేంద్రంలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తేనే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని, సీఎం కేసీఆర్ అందిస్తున్న పథకాలే విజయానికి శ్రీరామరక్ష అని అన్నారు. పార్టీ నాయకులు గుజ్జునూరి వెంకన్న, మల్లెపాక రమేశ్, బూర రాజేశ్, కూరెల్లి నాగరాజు, బూర రజినికాంత్, దేవులపల్లి మల్లయ్య, మల్లెపాక సుమన్, బూర సాయిలు, పసునూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న తేజస్విని, పార్టీ నాయకులు



ఇనుగుర్తి: ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


**ప్రకటన**
**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి తొర్రూరు**

ఓ.ఎస్. నెం. 14 ఆఫ్ 2018

వీరి మధ్య
వనమాల వైకుంఠం ...వాది
మరియు
మోతె సుగుణమ్మ & ఇతరులు ...ప్రతివాదులు
టు

ప్రతివాది నెం. 4
నంద్యాల జ్యోతి, భర్త: రఘోత్తం రెడ్డి,
తండ్రి: మోతె సంజీవరెడ్డి,
సాకిన్: భవాని నగర్, ఎన్.జి.ఓ. కాలనీ, హన్మకొండ టౌన్.

పైన తెలిపిన దావాలో నీకు పలుమార్లు సమన్లు పంపిననూ తామీలు కానందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రిక ద్వారా ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.

దివి: 12-12-2023 ఉదయం: 10.30 గం.లకు నీవు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టులో సదరు దావాలో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును. లేని యెడల సదరు దావా మీ పరోక్షముగా తీర్మాణించబడును.

''కోర్టు ఉత్తర్వుల ప్రకారముగా''

తేది: 04-11-2023,

ఇట్లు: **వల్లపు మహేష్,** అడ్వకేట్,
గాయత్రి మందిరం ప్రక్కన, తొర్రూరు. సెల్: 9440777292.


## నేటి నుంచి అంబేద్కర్ 'ఓపెన్' తరగతులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4: బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రత్యక్ష తరగతులు నేటి నుంచి ప్రారంభమవుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయ కర్త సీహెచ్ మల్లేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ బీఏ, బీకామ్, బీఎస్సీ, సెమిస్టర్ల షెడ్యూల్‌ను విడుదల చేశామన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అధ్యయన కేంద్రంలో తరగతులు ఉంటాయన్నారు. తరగతులకు సంబంధిచిన మరింత సమాచారం కోసం సెల్ నంబర్ 73829 29705లో సంప్రదించాలని తెలిపారు.


**కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వరంగ సంస్థ | SyndicateBank

**కాజీపేట్ శాఖ**
1-1-904, సిద్దార్థనగర్, కాజీపేట్, వరంగల్-506004
ఫోన్: 0870-2427555. మొబైల్: 8333929418
ఇ-మెయిల్: cb13608@canarabank.com

**స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,32,29,355.19 (ఒక కోటి ముప్పైరెండు లక్షల ఇరవై తొమ్మిదివేల మూడువందల యాభై ఐదు రూపాయల పందొమ్మిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s శివగంగ వాటర్ ప్లాంట్, ప్రొప్రయిటర్ శ్రీమతి బి. సరోజ భర్త బి.కిషన్ నాయక్,** S.No. 502/A, గోశాల దగ్గర భగత్‌నగర్ తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా-506324 మరియు హామీదారులు: శ్రీ భుక్యా శంకర్ తండ్రి బాలు C19 C21 బొడాక తండా రామన్నగూడెం గ్రామం నరసింహులపేట్ మండలం, మహబూబాబాద్ జిల్లా-506324 వారిని కోరుతూ 30-12-2022 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **02 ఆగస్టు, 2021**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు 30-12-2022 **తేదీగల డిమాండ్ నోటీసు**లో తెలిపిన ప్రకారం **రూ. 1,32,29,355.19 (ఒక కోటి ముప్పైరెండు లక్షల ఇరవై తొమ్మిదివేల మూడువందల యాభై ఐదు రూపాయల పందొమ్మిది పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్, కాజీపేట్, ఇం.నం. 1-1-904, సిద్ధార్థనగర్, కాజీపేట్, హనుమకొండ-506104 చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**చర సెక్యూరిటీల వివరణ:** M/s. శివగంగ వాటర్ ప్లాంట్ సంస్థ యొక్క స్టాక్స్, ప్లాంట్ మరియు మెషినరీ, ఫర్నిచర్ & ఫిక్చర్స్. **స్థిరాస్తి వివరణ:** మహబూబాబాద్ జిల్లా, చరణ్ స్కూల్ దగ్గర గోశాల తొర్రూర్ గ్రామం & మండలం వద్దగల సర్వే నం. 502/Aలో 427 చ.గజాల విస్తీర్ణం, G+1 అంతస్తులలోగల వాటర్ ప్లాంట్ బిల్డింగ్. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల యొక్క తాత్కాలిక షెడ్లతో ఖాళీ ప్లాట్లు, దక్షిణం: ప్రతిపాదిత 11 అ.రోడ్, తూర్పు: ప్రతిపాదిత 18 అ.రోడ్, పడమర: ప్రతిపాదిత 14 అ.రోడ్.

**తేది: 04-11-2023** | **సం/- అధీకృత అధికారి,**
**ప్రదేశం: కాజీపేట్** | **కెనరా బ్యాంక్.**


## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

నెల్లికుదురు, నవంబర్ 4: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేశారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు, ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనమందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అధ్యాపకులు రామ్మూర్తి, బాబు, యాకన్న, వెంకటేశ్వర్లు, సతీశ్, శ్రీనివాస్, సుధాకర్, స్పందన, వలంటీర్లు చరణ్, గణేశ్, రమేశ్, రాకేశ్, హరీశ్, రాజు, వీరన్న, రజాక్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.



కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న వలంటీర్లు, అధ్యాపకులు


**కెనరా బ్యాంక్** | Canara Bank | SyndicateBank
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
SME శాఖ, 1వ అంతస్తు, VSM కాంప్లెక్స్, చైతన్యపురి,
హనుమకొండ, ఇ-మెయిల్: cb3959@canarabank.com

**స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,42,54,309 (ఒక కోటి నలభై రెండు లక్షల యాభై నాలుగువేల మూడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s గాయత్రి వాటర్ ప్లాంట్,** యజమాని: శ్రీమతి బదావత్ విజయ, ఇం.నం. 3-114/2 (పాత), ఇం.నం. 3-800004 (కొత్త), బీరప్ప నగర్, తొర్రూర్ గ్రామం & మండలం, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ మరియు హామీదారులు: బదావత్ కిషన్, తండ్రి వెంకట్రామ్, ఇం.నం. 1-2, ధాన్‌సింగ్ తాండా, రామన్నగూడెం, నరసింహులుపేట, ముంగిమడుగు, మహబూబాబాద్ జిల్లా-506324 వారిని కోరుతూ **23-01-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **19 జూలై, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు 23-01-2023 **తేదీ డిమాండ్ నోటీసు**లో తెలిపిన ప్రకారం **రూ. 1,42,54,309/- (ఒక కోటి నలభై రెండు లక్షల యాభై నాలుగువేల మూడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)**మరియు దానిపై వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్, SME శాఖ, డోర్ నం. 1-1-3&4, VSM కాంప్లెక్స్, చైతన్యపురి, హనుమకొండ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిర సెక్యూరిటీల వివరణ:** M/s. గాయత్రీ వాటర్ ప్లాంట్ సంస్థ యొక్క స్టాక్స్, ప్లాంట్ మరియు మెషినరీ, ఫర్నిచర్ & ఫిక్చర్స్. **స్థిరాస్తి వివరణ:** మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్, బీరప్పనగర్ వద్దగల 238 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 5/83, ఇం.నం. 3-114/2 (పాత), ఇం.నం. 3-800004 (కొత్త) వద్ద భూమి మరియు G+2 భవనం యావత్తూ. సేల్‌డీడ్ ప్రకారం M/s. గాయత్రీ వాటర్ ప్లాంట్ పేరున **సరిహద్దులు:** ఉత్తరం: జటోత్ అమర్ సింగ్ ప్లాట్, దక్షిణం: బదావత్ కిషన్ ప్లాట్, తూర్పు: గంధే శ్రీధర్ ప్లాట్, పడమర: ప్రతిపాదిత రోడ్ 20అ.వెడల్పు.

**తేది: 04-11-2023** | **సం/- అధీకృత అధికారి,**
**ప్రదేశం: హనుమకొండ** | **కెనరా బ్యాంక్.**